క్లుప్తంగా

రైతులు ఆందోళన చెందొద్దు



రైతులతో మాట్లాడుతున్న పౌర సరఫరాల శాఖ మేనేజర్ సుగుణబాయి

హత్నూర(సంగారెడ్డి): రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను విరివిగా ఏర్పాటు చేస్తోందని, రైతులు చెందకూడదని జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ సుగుణబాయి అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ధాన్యం కొనుగోలు చేపడుతుందన్నారు. జిల్లాలో 209 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా లక్ష 83 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రణాళిక సిద్ధం చేయగా ఇప్పటివరకు 7వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ధాన్యం తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, తప్పని పరిస్థితుల్లో ధాన్యం కొనుగోలు చేయాల్సి వస్తే తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసి రైతులకు మేలు చేకూర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వివరించారు.

కార్మిక చట్టాలపై అవగాహన ఉండాలి



పరిశీలిస్తున్న హనుమంతరావు

సంగారెడ్డి టౌన్: కార్మిక చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హనుమంతరావు అన్నారు. మేడే సందర్భంగా సోమవారం కార్మికులకు మెడికల్ క్యాంపును నిర్వహించారు. కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ యాదయ్య, మెడికల్ క్యాంపు నిర్వాహకులు, కార్మికులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి



మాట్లాడుతున్న లక్ష్మారెడ్డి

కొండాపూర్(సంగారెడ్డి): సీపీఎస్‌ను రద్దు చేయాలని, కార్మికుల, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఐక్యత సాధించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అసంబద్ధమైన సీపీఎస్ పథకాన్ని ప్రభుత్వం రద్దు చేసేవరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో సైంటిఫిక్ టెంపర్‌ని పెంచకుండా విశ్వాసాలకు పెద్దపీట వేస్తూ డార్విన్ జీవపరిణామ సిద్ధాంతాన్ని, గాంధీజీ పోరాటాన్ని, భగత్‌సింగ్ పాఠాన్ని వివిధ రాష్ట్రాల స్థానిక పోరాటాల పాఠాలను సిలబస్ నుంచి తొలగించడం సరికాదన్నారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు, జిల్లా కార్యదర్శులు సాయితేజ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

వర్షం నీటిని తొలగిస్తాం



కాలనీని పరిశీలిస్తున్న నాయకులు, అధికారులు

నారాయణఖేడ్: సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్ తెలిపారు. నారాయణఖేడ్ పట్టణంలోని వర్షంతో నీట మునిగిన ఏఎస్‌నగర్ కాలనీ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలో రాకపోకలు సాగించేందుకు వీలుగా నిలిచిన వర్షం నీటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వర్క్ఇన్‌స్పెక్టర్ క్రాంతి, శానిటరీ అధికారి శ్రీనివాస్, నాయకులు అభిషేక్ షెట్కార్, పుటాల విఠల్ పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

సదాశివపేట(సంగారెడ్డి): సంగారెడ్డి పట్టణానికి చెందిన 150 మంది యువకులు నియోజకవర్గ బీజేపీ నాయకుడు శివరాజ్‌పాటిల్ సమక్షంలో సోమవారం బీజేపీలో చేరారు. సంగారెడ్డి నియోజకవర్గ కోకన్వీనర్ సత్యనారాయణ, నాయకులు శ్రీశైలంయాదవ్, కిరణ్, కూచిని సంతోష్, శ్రీకాంత్, కృష్ణగౌడ్, సార కృష్ణ, అంజియాదవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

సదాశివపేట(సంగారెడ్డి): కంటివెలుగు పథకాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ పులిమామిడిరాజు అన్నారు. సోమవారం పట్టణంలోని 12వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మేడే ఉత్సవాలు

జిల్లావ్యాప్తంగా మేడే ఉత్సవాలను కార్మికులు, కర్షకులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు కార్మిక జెండాలను ఆవిష్కరించారు. 8గంటల పనిదినాలను కల్పించాలని నినదిస్తూ అమెరికాలోని చికాగో నగరంలో ఎగిసిపడిన కార్మిక ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన అమరులను స్మరించుకున్నారు. కార్మిక హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.



జోగిపేట: మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు



సంగారెడ్డిలో..



నారాయణఖేడ్‌లో..



మునిపల్లిలో..



రామచంద్రాపురంలో..



జిన్నారంలో..



ఝరాసంగంలో..



సదాశివపేట పట్టణంలో..



జహీరాబాద్‌లో..



పటాన్‌చెరులో..



కోహీర్ థర్మల్ కర్మాగారంలో..



న్యాల్‌కల్‌లో..



ఎద్దుమైలారంలో..



సదాశివపేట పట్టణంలో..



జహీరాబాద్‌లో..



జిన్నారంలో..

రైతుల అభ్యున్నతే ధ్యేయం

జిన్నారం(పటాన్‌చెరు): రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని వావిలాల, కొడకంచి, ఊట్ల, జిన్నారం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. జెడ్పీ వైస్‌చైర్మన్ ప్రభాకర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పాల్గొన్నారు.

పుల్‌కల్(అందోల్): మండల కేంద్రంలో సోమవారం పీఏసీఎస్ చైర్మన్ అనంతరాజు కులకర్ణి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఏగ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ.2060 చెల్లిస్తామని పేర్కొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

పటాన్‌చెరు: అమీన్‌పూర్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది యువకులు ఆదివారం రాత్రి, మండే మార్కెట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. స్థానిక చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు బీరంగూడ చౌరాస్తా నుంచి ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు.



జిన్నారం: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం రామచంద్రాపురం పట్టణంలోని లక్ష్మీగార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్మికుల సభలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి, రాష్ట్ర శాసన మండలి మాజీ ప్రోటెమ్ చైర్మన్ వెన్నవరం భూపాల్ రెడ్డిలతో కలసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ కార్మిక విభాగం కార్యదర్శి నలకంటి యాదగిరియాదవ్, మాజీ కార్పొరేటర్ ఆంజయ్య, నాయకులు అదర్శ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫోన్ చోరీకి గురైతే సీఈఐఆర్‌లో ఫిర్యాదు చేయాలి

జహీరాబాద్: వినియోగదారులు తమ మొబైల్ ఫోన్ చోరీకి గురైతే వెంటనే సీఈఐఆర్ అప్లికేషన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని సీఐ భూపతి సూచించారు. ఇటీవల ఓ వ్యక్తికి చెందిన ఫోన్ తప్పిపోవడంతో రికవరీ చేసి సోమవారం ఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోయి మూడు నెలలు పూర్తయితే దగ్గరలోని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు చేసేటప్పుడు మొబైల్ బిల్, ఆధార్‌కార్డును జత చేయాలని సూచించారు. ఫోన్ పోయి మూడు నెలలు పూర్తి కాకుంటే ఫిర్యాదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అంతకంటే ముందు మీ-సేవ ద్వారా ఫోన్ పోయినట్లు పోలీసుస్టేషన్ నుంచి సర్టిఫికెట్ పొందాలన్నారు. తరువాత సీఈఐఆర్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇప్పటి వరకు జహీరాబాద్ రూరల్ పోలీసుస్టేషన్ పరిధిలో పడిపోయిన రెండు మొబైల్ ఫోన్‌లను రికవరీ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సంక్షిప్త వార్తలు

◆ రికార్డు స్థాయిలో ఖేడ్ ఆర్టీసీ డిపోకు ఆదాయం

నారాయణఖేడ్: ఆర్టీసీ డిపోకు ఆదివారం మునుపెన్నడూ లేనివిధంగా ఆదాయం సమకూరింది. ఒక్కరోజే రూ.11.93లక్షల ఆదాయం వచ్చినట్లు డీఎం మల్లేశయ్య, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజరు ప్రవీణ్‌కుమార్ తెలిపారు. అందులో బిచ్కుంద సర్వీసుకు రికార్డుస్థాయిలో రూ.78,512 వచ్చిందన్నారు. సోమవారం డిపోలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆసర్వీసు డ్రైవర్ వెంకటేశ్వర్, కండక్టర్ మాణిక్యంలను ప్రత్యేకంగా అభినందించారు. గత కొన్నిరోజులుగా మెదక్ రీజియన్ పరిధిలో మిగతా డిపోలకన్నా ఖేడ్ డిపోకు అధిక ఆదాయం వస్తోందని వివరించారు. మున్ముందు సైతం ఇదే విధంగా అత్యధిక ఆదాయం వచ్చేవిధంగా చూడాలన్నారు. మెకానికల్ ఫోర్‌మెన్ ధన్యారావు, మార్కెటింగ్ సెల్ ఇన్‌చార్జి పాండు పాల్గొన్నారు.

◆ కొనసాగుతున్న భూలక్ష్మమ్మ జాతర

నారాయణఖేడ్: మండలం తుర్కాపల్లిలో భూలక్ష్మమ్మ మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం పాచిబండ్ల ప్రదక్షణ, అన్నప్రసాద వితరణ, కుస్తీపోటీలను నిర్వహించారు. విగ్రాం రామాగౌడ్ పీపుల్స్ వెల్ఫేయిర్ ట్రస్టు చైర్మన్, కేంద్ర ఆహార సంస్థ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అంజాగౌడ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ బాధ్యులు ఘనంగా సన్మానించారు.

◆ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



కొండాపూర్(సంగారెడ్డి): యోగాతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని యోగా శిక్షకుడు విజయ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని గంగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం యోగా శిక్షణ శిబిరం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ యోగా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సింలు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మహబూబ్ పాల్గొన్నారు.

◆ భక్తిశ్రద్ధలతో వేంకటేశ్వరస్వామి కల్యాణం

నారాయణఖేడ్: మండలంలోని లింగాపూర్ గ్రామంలో వేంకటేశ్వరస్వామి కల్యాణ ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం లాజహోమం, పాచిబండ్ల ప్రదక్షణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. మాజీ ఎంపీ, టీపీసీసీ ఉపాధ్యక్షులు సురేశ్‌షెట్కార్ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్, ఎంపీటీసీ రాధాకృష్ణ, పూజారి వెంకట్ పంతులు, ఆలయ కమిటీ బాధ్యులు జెట్ల భాస్కర్, సంతోష్, నర్సింహులు, శంకర్, జ్ఞానేశ్వర్ సురేశ్ షెట్కార్‌ను సన్మానించారు.

◆ ఘనంగా బీరప్ప జాతర



జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని వావిలాల గ్రామంలో సోమవారం బీరప్పస్వామి జాతరను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్, ఎంపీపీ రవీందర్‌గౌడ్, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్డె కృష్ణ ఉత్సవాలకు హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం నాయకులను ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

◆ సమస్యల పరిష్కారానికి కృషి

రామచంద్రాపురం(పటాన్‌చెరు) డివిజన్ పరిధిలోని ఆయా కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ పుష్పనగేష్ తెలిపారు. సోమవారం పాతరామచంద్రాపురం, ఎస్సీ బస్తీలో ముఖాముఖి నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కంది శ్రీనివాస్, ప్రసాద్, దుర్గా,శ్రీనివాస్, పాల్గొన్నారు.

◆ సాయిబాబ ఆలయంలో పూజలు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): భారతినగర్ డివిజన్‌లోని ఎల్ఐజీ కాలనీలోని సాయిబాబ ఆలయంలో భక్తులు సోమవారంపూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్‌గౌడ్ పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

◆ ఘనంగా బ్రహ్మోత్సవాలు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొని

◆ నేడు ఇస్లామిక్ సెంటర్‌లో ఈద్ మిలాప్

జహీరాబాద్: ఈనెల 2వ తేదీన జమాతే ఏ ఇస్లామిక్ హింద్ ఆధ్వర్యంలో ఈద్ మిలాప్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. రాత్రి 7గంటలకు జహీరాబాద్ పట్టణంలోని ఇస్లామిక్ సెంటర్‌లో నిర్వహించనున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాణిక్‌రావుతో పాటు ప్రముఖులు మహమ్మద్‌ఖాన్, రాచయ్యస్వామి, జాన్‌వెస్లీ, ఆఫ్సర్ పాషఖాద్రి, నజీర్ అహ్మద్ హుసేన్, రాంచందర్, ఇంతియాజ్ హుసేన్‌లు హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి కుల, మతాలకు అతీతంగా ప్రజలు హాజరుకావాలని కోరారు.

◆ జేపీఎస్‌లను క్రమబద్ధీకరించాలి

నారాయణఖేడ్: ఓపీఎస్‌లుగా పనిచేస్తున్న వారిని జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా కన్వర్ట్‌చేసి క్రమబద్ధీకరించాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. ఉద్యోగాలు క్రమబద్ధీకరించాలని నారాయణఖేడ్ మండల పరిషత్తు కార్యాలయం ఎదుట ఏపీఎస్‌లు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. సమ్మెకు సంజీవరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు ఈశ్వరప్ప సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో ఓపీఎస్‌లు గుండుపాటిల్, అనిల్‌పాటిల్, వినయ్, కాశయ్య పాల్గొన్నారు.

◆ వైకుంఠపురంలో వేసవి శిబిరాలు

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి పట్టణ శివారులోని వైకుంఠపుర దేవాలయంలో చిన్నారులకు వేసవి శిబిరాన్ని సోమవారం ఆలయ ప్రధాన అర్చకులు వరదాచార్యులు ప్రారంభించారు. విద్యార్థులకు గురుప్రార్థన భగవద్గీత శ్లోకాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ నెల 14వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

◆ అండగా ఉంటా.. అధైర్య పడొద్దు



వట్‌పల్లి(అందోల్): మండల పరిధిలోని మేడికుందా గ్రామంలో ఇటీవల మరణించిన మృతుల కుటుంబాలను సోమవారం మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహా పరామర్శించారు. గ్రామానికి చెందిన కర్రనోళ్ల వీరయ్య, కుమారి, గుడిసె భూమయ్య, ప్యారారం బాబు అనే నలుగురు ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా దామోదర రాజనర్సింహా మాట్లాడుతూ అధైర్య పడవద్దని అండగా ఉంటానని బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు కమార్‌రావు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రామచంద్రాపురం(పటాన్‌చెరు):ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర శాసనమండలి మాజీ ప్రోటెమ్ చైర్మన్ వెన్నవరం భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం రామచంద్రాపురం పట్టణంలో బీఆర్‌ఎస్ నాయకులు మోహన్ రెడ్డి తన సొంత నిధులతో నిర్మించిన తుల్జాభవాని ఆలయ కమాన్, భారతినగర్ డివిజన్‌లోని నేతజీ గ్రౌండ్ రూ.5లక్షల వ్యయంతో నిర్మిస్తున్న షటర్‌ల నిర్మాణాన్ని ప్రారంభించారు. అదేవిధంగా ఈఎస్ఐ ప్రాంగణంలో రామాలయ అభివృద్ధి పనులు, ఎంఐజీకాలనీలో మహిళా భవనాన్ని ప్రారంభించారు. వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్‌లు పుష్పనగేష్, వెన్నవరం సింధుఆదర్శ్‌రెడ్డి, స్థానిక నేతలు పాల్గొన్నారు.



కమాన్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

కొనసాగుతున్న జేపీఎస్‌ల సమ్మె

రాయికోడ్(అందోల్): ఎంపీడీఓ కార్యాలయం ఎదుట మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె సోమవారం నాలుగో రోజుకు చేరుకుంది. సమ్మెకు సీఐటీయూ మండల కన్వీనర్ దశరథ్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేపీఎస్‌లను రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో నిరసన

కంది(సంగారెడ్డి): సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ జూనియర్ కార్యదర్శులు సోమవారం కళ్లకు గంతలు కట్టుకొని వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శుల సంఘం నాయకులు అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంగారెడ్డి, కంది మండలాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జోగిపేట(అందోల్): సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె 4వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వినీత్, కృష్ణ, సాయి, నరసింహగౌడ్, మనోజ్, మీన, శ్రీహర్ష, భాగ్యలక్ష్మి, పుష్పలత, పవన్, అశోక్, రాము, నాగరాజు, నర్సింలు, ప్రదీప్, లింగాగౌడ్ పాల్గొన్నారు.



కందిలో నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్యదర్శులు



జోగిపేట: కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్యదర్శులు

ఐకేపీ వీఓఏల వినూత్న నిరసన



జోగిపేటలో చీరలు ధరించి నిరసన తెలుపుతున్న వీఓఏలు



న్యాల్‌కల్‌లో సమ్మె చేస్తున్న వీఓఏలు

ఝరాసంగం(జహీరాబాద్): ఐకేపీలో విధులు నిర్వహిస్తున్న వీఓఏల సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హన్మంత్‌రావు పాటిల్ డిమాండ్ చేశారు. సోమవారం ఝరాసంగం ఐకేపీ కార్యాలయం ఆవరణలో సమ్మె నిర్వహిస్తున్న వీఓఏలకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఐకేపీ వీఓఏలు పాల్గొన్నారు.

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని ఐకేపీ కార్యాలయం ఆవరణలో వీఓఏలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె సోమవారంతో 15రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో వీఓఏలు నాగేందర్, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట(అందోల్): వీఓఏ నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం 15వ రోజు మహిళా వీఓఏలు మేడేను పురస్కరించుకొని ఎరుపు రంగు చీరలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లన్న, ఆంజనేయులు, లక్ష్మారెడ్డి, వీఓఏలు పాల్గొన్నారు.

ఘనంగా భూపాల్‌రెడ్డి జన్మదినం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రాష్ట్ర శాసన మండలి మాజీ ప్రోటెమ్ చైర్మన్ వెన్నవరం భూపాల్‌రెడ్డి జన్మదినాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్‌ఎస్ నాయకులు వెన్నవరం మోహన్‌రెడ్డి, కార్పొరేటర్‌లు వెన్నవరం సింధు ఆదర్శ్‌రెడ్డి, పుష్పనగేష్ ఆధ్వర్యంలో పలు చోట్ల కేకులు కట్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, భారతినగర్, రామచంద్రాపురం డివిజన్‌ల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావును కలిసిన భూపాల్‌రెడ్డి

మంత్రి హరీశ్‌రావును సోమవారం మాజీ ఎమ్మెల్సీ వెన్నవరం భూపాల్‌రెడ్డి ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డికి మంత్రి హరీశ్‌రావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



స్వీట్ తినిపిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

ఆలయాల అభివృద్ధికి కృషి

పటాన్‌చెరు టౌన్: ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. అమీన్‌పూర్ మండలంలోని జానకంపేట గ్రామంలో నిర్వహిస్తున్న రేణుకా ఎల్లమ్మ జాతరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు శేఖర్, కిరణ్, సుధాకర్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.